

# నవభూమి

తెలంగాణ

అనుబంధం

12 ఏప్రిల్,2025 శనివారం పేజీలు:5

www.epaper.navabhoomi.in




## విద్యా ప్రమాణాల పరిరక్షణకు యాజమాన్యం,

# అధ్యాపకులదే బాధ్యత

- జేఎన్టీయూ హెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి
- జేఎన్‌టీయూహెచ్ ఆధ్వర్యంలో విజయవంతమైన అనుబంధ కళాశాలల ఇంటరాక్షన్ సమావేశం
- హైదరాబాద్ పరిధిలో 20 వేలకు పైగా కంప్యూటర్ సైన్స్ సీట్లు
- జేఎన్‌టీయూ బ్రాండ్ పట్ల విశ్వాసం ఉండేంతవరకే విద్యార్థులు మమ్మల్ని ఎంచుకుంటారు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 11, (నవభూమి ప్రతినిధి) :** విద్యా ప్రమాణాల రక్షణలో ప్రతి కళాశాల పాలకులు, అధ్యాపకులు బాధ్యత వహించాలని జేఎన్టీయూ హెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి సూచించారు. జేఎన్‌టీయూహెచ్ ఆధ్వర్యంలో అనుబంధ ఇంజినీరింగ్, ఫార్మసీ, స్టాండలోన్ ఎంబీఏ కళాశాలల (ఆటోనమస్, నాన్, ఆటోనమస్) చైర్మన్‌లు, సెక్రటరీలు, ప్రిన్సిపాల్‌లతో ఇంటరాక్షన్ మీటింగ్, శుక్రవారం జేఎన్‌టీయూహెచ్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర రావు, నాన్-ఆటోనమస్ డైరెక్టర్ డా. ఎస్. తారా కళ్యాణి, ఆటోనమస్ డైరెక్టర్ డా. బి. రవీందర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ సమావేశం తనకు ఒక హోంకమింగ్ లాంటిదన్నారు. 2016 వరకు జేఎన్‌టీయూ వ్యవస్థలో పనిచేశానని తెలిపారు. అనంతరం గుజరాత్, ఒడిషాలో ఉపకులపతులుగా బాధ్యతలు నిర్వహించామన్నారు. అనుబంధ ప్రక్రియను పారదర్శకంగా, న్యాయంగా నిర్వహించడమే ఈ సమావేశ ఉద్దేశమన్నారు. ఆటోనమస్ కళాశాలల్లో ఫలితాల్లో అన్యాయ పద్ధతులు కనిపిస్తున్నాయని, డిస్టింక్షన్‌ల సంఖ్యలో 25 శాతం వరకు గణనీయమైన వ్యత్యాసాలు ఉండటంతో కొన్ని ఫలితాలను తాత్కాలికంగా నిలిపివేశామన్నారు. సంబంధిత కళాశాలలతో సంప్రదింపులు జరిపి సరైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. హైదరాబాద్ పరిధిలో 20,000కు పైగా కంప్యూటర్ సైన్స్ సీట్లు ఉండటం, అలాగే ఎఐ వంటి కొత్త సాంకేతిక పరిణామాలు ఉద్యోగ అవకాశాలపై ప్రభావం చూపుతున్నాయన్నారు. జేఎన్‌టీయూ బ్రాండ్ పట్ల విశ్వాసం ఉండేంతవరకే విద్యార్థులు మమ్మల్ని ఎంచుకుంటారని, అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఆధారిత పరిశోధనకు ప్రాధాన్యత, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు చేయాలని అన్నారు. జాతీయ విద్యా విధానం పరిధిలో టెక్నికల్ యూనివర్సిటీ రిసెర్చ్ యూనివర్సిటీ మల్టీ డిసిప్లినరి డిగ్రీ మంజూరు సంస్థ వలె భవిష్యత్తు మార్పుల గురించి వివరించారు. పీహెచ్ డి గైడ్‌లుగా ఎంపిక ప్రక్రియను సులభతరం చేయడం, ఐఐటీ లు, ఎన్‌ఐటీలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాల నుండి పీహెచ్డి పొందినవారికి నేరుగా గైడ్‌గా అవకాశం. జేఎన్టీయూ వ్యవస్థలో 10 సెంటర్ అప్ ఎక్స్లెన్స్ లను ఏర్పాటు చేయడం, అనుబంధ, స్వయం పాలిత కళాశాలల వనరులను ఉపయోగించాలన్నారు. వ్యవస్థను మోసం చేయకండి. విశ్వాసంతో కలిసి పని చేద్దాం. ఇది మనందరి భవిష్యత్తు కోసం అని ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం నియంత్రణ మాత్రమే కాకుండా, మార్గనిర్దేశక పాత్ర కూడా పోషించాల్సిన అవసరం ఉందన్నారు. రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర రావు చర్చకు వచ్చిన ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ సమావేశం విజయవంతంగా జరిగిందన్నారు. డైరెక్టర్ డా. ఎస్. తారా కళ్యాణి చర్చించిన అంశాలకు సంబంధించిన అమలు చేయదగిన నిర్ణయాలను పొందుపరిచిన సమగ్ర కార్యాచరణ పత్రాన్ని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కొత్త విద్యా సంవత్సరానికి అనుబంధ ప్రక్రియలు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. విశ్వవిద్యాలయం ప్రమాణాలను మరింత బలోపేతం చేయడంలో అన్నివర్గాల సహకారం అవసరమని డా. తారా కళ్యాణి పేర్కొని, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భగభగలు సెగ సెగలు

**వరంగల్-నవభూమిబ్యూరో:** భానుడి భగభగతో జనం విలవిల్లాడుతున్నారు. ఉదయం 10 గంటల నుంచే సూర్యుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. మొన్నటివరకు సాధారణ పరిస్థితి ఉండగా శుక్రవారం పగటి ఉష్ణోగ్రత 40 డిగ్రీలకు చేరింది. మధ్యాహ్నం వేళ ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉండడంతో రహదారులపై వెళ్లే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి.ఎండ నుంచి ఉపశమనం కోసం బల్దియా రక్షణ చర్యలు తీసుకోకపోవడంతో నగరవాసులకు ఇబ్బందులు తప్పడం లేదు. గ్రేటర్ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటుచేసినా అవి నామమాత్రంగా ఉన్నాయి. చాలాచోట్ల నీళ్లు పోసేందుకు మనుషులను నియమించలేదు. తడకల షెడ్ వేసి, బ్యానర్ మాత్రం కట్టారు. దాహం తీర్చే చలివేంద్రాలు కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకుండా నగరంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. వాటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి.ఎండాకాలం వచ్చిం దంటే ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనదారులకు అగ్ని పరీక్ష తప్పడం లేదు. వేడి నుంచి ఉపశమనం కోసం సిగ్నల్ పాయింట్స్ వద్ద సన్ షేడ్ గ్రీన్ నెట్ ఏర్పాటు చేయాల్సిన బల్దియా అధికారులు అలాంటి ఏర్పాట్లేవీ చేయడం లేదు.

# ఎండి.జువేరియాను అభినందించిన సబ్ కలెక్టర్

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 11:-** టీజీ పిఎస్సి గ్రూపు ఒన్ అధికారిగా ఎంపికైన ఎండి.జువేరియాను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ శుక్రవారం సాయంత్రం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని మిర్యాలగూడ నుండి గ్రూపు ఒన్ అధికారి కావడం అభినందనీయమన్నారు. సివిల్స్ పరీక్షలకు మరింత పటిష్టంగా చదివి సాధించాలని కోరారు.

ఆమె మాట్లాడుతూ గ్రూపు ఒన్ సాధనలో కష్ట పడి చదివానని సివిల్స్ లో కష్ట పడతానని పేర్కొన్నారు. ఆమె తండ్రి ఎండి. మౌజం అలీ, అక్క, బావలున్నారు.




# రూ.10 వేల కోట్ల ఆర్థిక మోసం!

## బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపణ

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ విధ్వంసంతో పాటు రూ.10 వేల కోట్ల బడా ఆర్థిక మోసం కూడా జరిగిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఆ భూముల పేరిట సీఎం రేవంత్‌రెడ్డి ఈ కుంభకోణానికి తెరతీశారన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ సర్కారు రిజర్వ్ బ్యాంకును, బ్యాంకులను, దేశాన్ని మోసం చేసిందని పేర్కొన్నారు. భూమిపై ఎలాంటి యాజమాన్య హక్కులు లేకుండానే టీజీఐఐసీ ఆ భూమిని ఐసీఐసీఐ బ్యాంకుకు ఎలా తనఖా పెట్టింది? సేల్ డీడ్ కూడా లేని భూమికి బ్యాంకు ఎలా రుణం ఇచ్చింది? ఇది మోసం కాదా? అని ఆయన ప్రశ్నించారు. భూ యాజమాన్య హక్కు ఎవరిదో తెలుసుకోకుండానే రూ.10 వేల కోట్ల రుణమిచ్చిన ఐసీఐసీఐ బ్యాంకు తన విశ్వసనీయతను కోల్పోయిందన్నారు. ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్టమెంట్ అనే కంపెనీ రేవంత్‌రెడ్డికి బ్రోకరిజం చేసిందని, దీని వెనక బీజేపీ ఎంపీ హస్తం ఉందని ఆరోపించారు.

ఇందుకుగాను సదరు కంపెనీకి రూ.169.84 కోట్లు లంచం ఇచ్చారని విమర్శించారు. కంచ గచ్చిబౌలి భూములపై కోర్టు తీర్పు అనంతరం టీజీఐఐసీకి ఆ భూములు అప్పగిస్తున్నట్లు జీవో మాత్రమే ఇచ్చారన్నారు. సేల్ డీడ్, మ్యుటేషన్ చేయలేదని, భూములకు హక్కుదారుగా నిర్ధారించలేదని చెప్పారు.

తనది కాని భూమిని బ్రోకర్ కంపెనీ మాట విని, టీజీఐఐసీ తాకట్టు పెట్టిందని ఆరోపించారు. ఈ మోసానికి టీజీఐఐసీతో పాటు పరిశ్రమల శాఖ కార్యదర్శిని జైల్లో పెట్టొచ్చని తెలిపారు. సీఎం రేవంత్, ఐసీఐసీఐ బ్యాంకు, బ్రోకర్ సంస్థ పాత్రపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారాన్ని అడ్డుకోకపోతే రేవంత్ సర్కారు మరో 60 వేల కోట్ల భూదోపిడీకి పాల్పడుతుందన్నారు. బీకన్ ట్రస్టీషిప్, ట్రస్ట్ అడ్వైజర్స్ సంస్థలపై వెంటనే నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ లెక్కల ప్రకారం కంచగచ్చిబౌలి ప్రాంతంలో గజం విలువ రూ.26,900 అని.. అంటే 400 ఎకరాలకు రూ.5,239.84 కోట్లు మాత్రమేనని, మరోవైపు అక్రమ మార్గంలో రుణం పొందేందుకు రెవెన్యూ శాఖ ఆ భూమి విలువ 30 వేల కోట్లు అని చెప్పుకొందని విమర్శించారు. ప్రభుత్వం, బ్రోకర్ సంస్థ, ఐసీఐసీఐ బ్యాంకు కుమ్మక్కై ఆ భూమికి లేని విలువను ఉన్నట్లుగా చూపి రూ.10 వేల కోట్ల రుణం తీసుకున్నారని తెలిపారు.

## హనుమాన్ శోభాయాత్రకు ఆర్థిక సాయం అందించిన టైలర్ అసోసియేషన్ సభ్యులు



**చేగుంట ఏప్రిల్ 12 నవభూమి-** చేగుంటలో హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయాత్ర కోసం టైలర్ అసోసియేషన్ సభ్యులు స్వామివారి 2000 రూపాయల నగదును అందజేశారు టైలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీశైలం శ్రీనివాస్ అందించారు ఈ కార్యక్రమంలో టైలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీశైలం శ్రీనివాస్ ముత్యాల్ సాయిబాబా కర్ణం గణేష్ నాగరాజు సోమ సురేష్ టైలర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

### బోయినపల్లి ప్రణయ్‌ను సన్మానించిన ప్రముఖ సంఘ సేవకుడు పరంజ్యోతి



**చేగుంట ఏప్రిల్ 11 నవభూమి-** చేగుంట మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మాత్మ జ్యోతి బా పూలే గారి 109వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినరు అదేవిధంగా చేగుంట తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న బోయిన్పల్లి ప్రణయ్ ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 17వ ర్యాంకు సాధించిన సందర్భముగా ప్రముఖ సంఘ సేవకుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆయన పరంజ్యోతి శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, మండల సర్వే రవీందర్ రెడ్డి తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన - ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి ఏప్రిల్ 11 (నవభూమి):** రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామనికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు దొమ్మటి వెంకటేష్ సోదరి శ్వేత - వినయ్ కుమార్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన. రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు



# గుడి కన్నా బడి గొప్పది:

## జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా టీపీటీఎఫ్ నివాళి

**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 11, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు మాట్లాడుతూ, జ్యోతిబాపూలే సత్యం, సమానత్వం సూత్రాల ఆధారంగా సత్యశోధక సమాజాన్ని స్థాపించి, బాలికల కోసం పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు ఏర్పాటు చేసిన మహనీయుడని కొనియాడారు.

జ్యోతిబాపూలే తన భార్య సావిత్రిబాయిని ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది, గుడి కన్నా బడి గొప్పది అనే సందేశాన్ని సమాజానికి అందించారని, కుల వ్యవస్థను బానిసత్వంగా భావిస్తూ దానికి వ్యతిరేకంగా గులాంగిరి పుస్తకాన్ని రచించారని ఆయన తెలిపారు. అలాగే, బ్రాహ్మణులు లేకుండా కర్మకాండలు, వివాహాలు నిర్వహించిన ఆయన సామాజిక సంస్కరణలకు చేసిన కృషి అనన్యమన్నారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులకు బోధనతో పాటు సామాజిక అసమానతల కారణాలను వివరించి, వారిని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఉందని శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల విద్యాధికారి రాందాస్, జెడ్.పీ.హెచ్.ఎస్ ఈదుల పూసపల్లి ప్రధానోపాధ్యాయులు పూజారి వీరయ్య,



జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు చీకటి ఉపేందర్, బొల్లం శ్రీనివాస్, రాచకొండ ఉపేందర్, సంగ శ్రీనివాస్, వివిధ మండలాల బాధ్యులు సరెడ్డి రామలింగారెడ్డి, మాలోత్ భావుసింగ్, సజ్జనం విద్యాసాగర్, బాబురావు, నాయకులు సరిరాం, సురేష్, ఎండి రఫీక్ తదితరులు పాల్గొన్నారు. జ్యోతిబాపూలే ఆశయాలను నీడలా కాపాడుకుంటూ, విద్య ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావాలని ఈ సందర్భంగా నిర్వాహకులు సంకల్పించారు.

# అవినీతి రహిత పాలనే మోడీ లక్ష్యం

- బీజేపీ పుంజుకుందనే నిదర్శనమే ఎమ్మెల్సీ ఎన్నికల విజయం
- అందరం ఐక్యతతో పనిచేస్తే విజయం తథ్యం
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**మెదక్ ప్రతినిధి నవభూమి :** ప్రతి కార్యకర్త ఐక్యమత్యం తో పని చేస్తే విజయం తథ్యం అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని స్థానిక సాయి బాలాజీ గార్డెన్ లో బీజేపీ జిల్లా అధ్యక్షులు వెల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన అంజిరెడ్డి, కొమురయ్య లకు ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మెదక్ ఎంపీ రఘునందన్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పాలన పూర్తిగా విఫలం అయిందని అన్నారు.దేశంలో కాంగ్రెస్ కేవలం మూడు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉందని రానున్న ఎన్నికల్లో ఆ మూడు స్థానాలు బీజేపీ కైవసం చేసుకొని ప్రజాస్వామ్య పాలనను అందించనున్నట్లు పేర్కొన్నారు.బీజేపీ ని తెలంగాణ లోకి రానివ్వం అన్న రేవంత్ అంత మూరు?డు మరొకరు లేరని ఇద్దరు ఎంపీలతో బీజేపీ ప్రారంభమై బీజేపీ ప్రస్థానం నేడు దేశములో అధికారంలో ఉన్నామని గుర్తు చేశారు.తెలంగాణ లో ఏమీ చేయాలనుకుంటే అది చేస్తామని మీలాగా మాటలు చెప్పే ప్రభుత్వం మాది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు మోడీ ఒక మాట చెబితే ప్రపంచమంతా వినే స్థాయికి ఎదిగిందని అది గుర్తుంచుకోవాలని సూచించారు. ఇప్పటికే 12యేండ్ల పాలన లో ఆర్టికల్ 370ని రద్దుచేశామని అలాగే వాకబోర్డ్ సైతం రద్దు చేసినట్లు తెలిపారు.ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు మోడీ కంకణ బద్దులై ఉన్నారని అయోధ్య లో రాములోరి గుడి కట్టింది బీజేపీయే అని మోడీ కనిపిస్తే దండాలు పెట్టె పరిస్థితి వచ్చిందన్నారు.గెలువరు అనుకున్న మెదక్ ఎంపి, రెండు ఎమ్మెల్సీ లను కార్యకర్తల శ్రమతో గెలిచినం అని కష్టాల్లో ఉన్న బీజేపీ క్యాడర్ కు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెదక్ లో జడ్పి, మున్సిపల్ చైర్మన్, సర్పంచులు, ఎంపిపి బీజేపీ కైవసం చేసుకుంటుందన్నారు. గత బిఆర్ ఎస్ అధికారంలో ఉన్న పదేండ్లు జాగలు అమ్మినోళ్లు, నిజాం షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తామన్నోళు ఎం చేశారని మొగోళ్లను బతుకమ్మ ఆడించిన చరిత్ర బిఆర్ఎస్ ది అని ఏద్దేవా చేశారు.మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ లు వేలాది ఎకరాల పేదల భూములు లాక్కున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం కదా అని ప్రశ్నించారు. భూములు ఎలా అమ్ముతారని కేటీఆర్ మాట్లాడటం విడ్డురంగా ఉందని విమర్శించారు.హైదరాబాద్ లో ఎంఐఎం కు దీటుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీచేస్తుందని ఎంఐఎం తో బిఆర్ఎస్ లోపాయకారి ఒప్పందం కుదుర్చుకొని సూటుకేసులు తీసుకున్నారని ఆరోపించారు.12 ఏండ్ల పాలనలో ఎలాంటి అవినీతి లేకుండా మోడీ పారదర్శక పాలన సాగుతుందన్నారు. దేశంలో అన్ని మతాలు, అన్ని కులాలకు ఒకే చట్టం ఉండాలన్నదే మోడీ తపన అని త్వరలోనే ఆ చట్టం తీసుకొస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ నాయకులను గెలిపించే బాధ్యత మాపై ఉందని మెదక్ జిల్లాలో కాషాయ జెండాను ఎగురవేస్తాం ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కొమురయ్య లను గజమాల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ , ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ , జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్యనారాయణ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్ , స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాగి రాములు , జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎం ఎల్ ఎం రెడ్డి, శ్రీనివాస్ , పట్టణాధ్యక్షుడు ప్రసాద్ , అసెంబ్లీ కన్వీనర్ మధు, సీనియర్ నాయకులు , గుండు మల్లేశం , శ్యామ్ సుందర్ ,జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు ఉన్నారు



# రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ జైత్ర యాత్ర



**చేగుంట ఏప్రిల్ 12 నవభూమి-** చేగుంట మండల కోఆర్డినేటర్ జనగామ మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆద్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మల్లారెడ్డి అన్నారు. చేగుంట మండలంలోని బి కొండాపూర్, నుండి బోనాల గ్రామం వరకు ఇంటింటా జైత్రయాత్ర వివరాలను తెలియజేస్తూ కార్యకర్తలు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ జనరల్ సెక్రటి మొజామిల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ ఉపాధ్యక్షులు మద్దూరి రాజు కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు అయిత పరంజ్యోతి, సండ్రుగు శ్రీకాంత్, మాజీ దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయి కుమార్ గౌడ్, గ్రామ అధ్యక్షులు రమేష్, గోపాల్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ రమేష్ గుప్త ఉపాధ్యక్షులు సంతోష్, శ్రీకాంత్ స్వామి సంతోస్ యాదవ్ , రంగమ్మ గారి శ్రీకాంత్ రెడ్డి, రంగమ్మ గారి నరసింహారెడ్డి బాస రాజు గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి



**మంచిర్యాలజిల్లా ప్రతినిధి-నవభూమి-** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలన అణగారిన కుల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఆయన గులాంగిరి, తృతీయరత్న, బ్రాహ్మణంచే కసాబ్ రచించి బడుగు బలహీన వర్గాల ప్రజలలో చైతన్యం తీసుకువచ్చాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కలగూర లింగయ్య, ఉపాధ్యక్షులు సిహెచ్ రాజ మల్లయ్య, నేరళ్ల శంకర్, గౌరవ అధ్యక్షులు దుర్గం రాజేష్, గౌడిసెల దశరథం, అధికార ప్రతినిధి కుంటాల శంకర్, సహాయ కార్యదర్శి సిర్ర దివాకర్,ఎమ్ శశిధర్,లు పాల్గొన్నారు

# ఘనంగా మహాత్మా జ్యోతి బాపులే జయంతి

**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా జ్యోతి బాపులే 198 వ జయంతి వేడుకలను స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము కొలువుతీరినాక ప్రగతి భవన్ పేరుని మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ గా మార్చి,బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి కోసం సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తుందని అన్నారు. సామాజిక సాధికారత కోసం తెలంగాణలో సమగ్ర కుల గణన చేపట్టడం, బీసీలకు 42% రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ వంటి అనేక నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న విషయాలు పూలే గారి స్ఫూర్తితోనే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల



శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం కళ,సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య అబ్దుల్ అజీజ్,పలిగిరి కనకరాజు, నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న -కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి ఏప్రిల్ 11 ( నవభూమి):** రాయపర్తి మండలం,కోలన్ పల్లి గ్రామంలో సంఘసంస్కర్త మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లోలి భాగంగా మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, సేవలను స్మరించుకొని ఘనంగా జన్మదిన వేడుకలనూ నిర్వహించిన కార్యక్రమం. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరు మహనీయుడికి నివాళులర్పించి,దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాటాడుతూ మహనీయుని ఆశాయలను కొనసాగిస్తాం అని,పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని అన్నారు, ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నానని చెప్పారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఉద్ఘాటించారు, సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని



గుర్తుచేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు,పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు





**వీపనగండ్ల ఏప్రిల్ 12 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి 198వ వేడుకలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం ఆహ్వాన మేరకు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గంటల రాముడు, కలిసి స్థానిక ఎస్సై కేరాణి, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రస్థాపన కమిటీ అధ్యక్షుడు మీసాల రామన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎత్తం కృష్ణయ్య, ఎస్ రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముంత మల్లయ్య యాదవ్, మహాత్మ జ్యోతిరావు పూలేకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, భారత సామాజిక పునర్నిర్మాణ దిక్సూచిగా అన్నగారిన వర్గాలకు మహా నాయకుడిగా మహాత్మ జ్యోతిరావు పూలే అనాటి వర్గాల



ప్రజలకు విద్యను నేర్పించి విద్యను పరిచయం చేసిన వ్యక్తి మహానుభావుడు గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మీసాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి దయపు.రాజు, మీసాల రాజశేఖర్, మీసాల గంగూలీ, సహదేవుడు, అశోక్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముంత కృష్ణ, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో గాంధీ కాలనీలో మహాత్మ పూలే జయంతి

**కొత్తగూడెం ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం పిఎం విశ్వకర్మ జిల్లా కోఆర్డినేటర్, బిజెపి జిల్లా నాయకులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మహాత్మ జ్యోతిరావు పూలేచిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆధునిక భారతదేశ చరిత్రలో సామాజిక పరివర్తన ఉద్యమాలకు బలమైన పునాది వేసిన గొప్ప వ్యక్తులలో జ్యోతిరావు పూలే అన్నది జగమెరిగిన సత్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు కొదమ సింహం పాండురంగ చార్యులు, అసెంబ్లీ కన్వీనర్ టీ. నరేంద్రబాబు, బైరి నిర్మలా, మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, గౌడుగు శ్రీధర్ యాదవ్, జతంగి కృష్ణ, గూగు లోత్ శీను, రాజేష్ నాయక్, మోహన్ రావు గౌడ్, పెర బోయిన నరసింహా ముదిరాజ్, మీసాల దుర్గారావు, బలగం శ్రీధర్, మహిళ పట్టణ అధ్యక్షులు విజయ, రమాదేవి, కూరపాటి రామారావు, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చెక్ డ్యాంలో నీట మునిగి వ్యక్తి మృతి

### నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పాపన్నపేట



**పాపన్నపేట ప్రతినిధి-నవభూమి-** మండల పరిధిలోని పొడ్చన్ పల్లి గ్రామ శివారులో ఉన్న మంజీరా నది చెక్ డ్యాంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఏఎస్సై సంగన్న కథనం ప్రకారం వివరాలు... గ్రామానికి చెందిన అక్కమోల అనిల్ (22) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గురువారం ఉదయం సమయంలో తన బైక్ పై ఇంటి నుండి బయటకు వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి తిరిగి రాక పోవడంతో కుటుంబీకులు చుట్టూ పక్కల వెతకసాగారు. శుక్రవారం గ్రామ శివారులో ఉన్న చెక్ డ్యాం ఒడ్డునా అటుగా వెళ్లిన స్థానికులకు అనిల్ ద్విచక్ర వాహనం, చెప్పులు కనిపించాయి. స్థానికుల సాయంతో నీటిలో గాలించగా అనిల్ మృతదేహం లభ్యమైంది. పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య తో పాటు ఒక కూతురు ఉంది. అనిల్ మృతిపై అనుమానం ఉందని తండ్రి పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ పేర్కొన్నారు.

# మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



**వీపనగండ్ల ఏప్రిల్ 12 నవభూమి-** జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఎం నాయకులు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు సిహెచ్ వెంకటయ్య ,ఆశన్న ,ఈశ్వర్, నాయకులు వెంకటేష్ గౌడ్, నక్క శ్రీనివాసులు , నల్ల పోతుల బాలస్వామి పాల్గొన్నారు

# రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి



**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణ రవిద్రఖని రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. మంచిర్యాల రైల్వే ఇన్వెస్టిగేషన్ అధికారి సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం రవీంద్రఖని, మంచిర్యాల రైల్వేస్టేషన్ల మధ్య సంఘమిత్ర ఎక్స్ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవడం వలన శరీరం మొత్తం ఛిద్రమై ముక్కలు ముక్కలై గుర్తుపట్టుటకు వీలు లేకుండా ఉందని తెలిపారు. మృతుడు అందాజా 5’4” ఎత్తు, తెలుపు నిలువుగీతలు గల బ్లాక్ కలర్ పాయింట్, రెడ్ కలర్ డ్రాయర్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతుని వివరాలు తెలియనందున మృతదేహాన్ని మంచిర్యాల గవర్నమెంట్ ఆసుపత్రిలో మార్చురీ నందు భద్రపరచడమైనదని తెలిపారు. మృతునికి సంబంధించిన ఎవరైనా ఉంటే 9618689879, 8712658596 నెంబర్లకు సంప్రదించాలని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి



**జన్నారం, నవభూమి:-** మహాత్మ జ్యోతి బాపులే 198వ జయంతి పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలోమండల కేంద్రంలోని శుక్రవారం అంబేద్కర్ భవన్లో మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అంబేద్కర్ వాదులుమరియు బీసీ కుల సంఘాల నాయకులు హాజరయ్యారు. మహాత్మ జ్యోతిబాపూలే సంఘసంస్కర్తగా, అనగారిన పేద బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడానికి చదివే ఏకైక ఆయుధమని జ్ఞానం ఒక్కటే భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేయగలరని ఎన్నో కష్టనష్టాలకు వచ్చి, భారతదేశంలో తరతరాలుగా వేళ్లానుకుపోయిన సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి కంకణం కట్టుకొని నిరక్షరాస్యురాలైన తన భార్యకు చదువు నేర్పించిన గొప్ప మానవతావాది మహాత్మ జ్యోతిబాపూలే. పాల్గొన్న ప్రతి నాయకుడు మాట్లాడుతూ పూలే సేవలను కొనియాడం జరిగింది. కార్యక్రమంలో సిటీమల భరత్ కుమార్ అంబేద్కర్ సంఘ మండల అధ్యక్షులు, బోర్లకుంట ప్రభుదాసు అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు, మామిడిపల్లి ఇందయ్య అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, గడ్డం శ్రీనివాస్ దళిత సేన జిల్లా అధ్యక్షులు, కోడూరు చంద్రయ్య బీసీ కులాల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, కర్ని అక్క పెల్లి నరసింహులు బీసీ కులాల కరీంనగర్ జిల్లా జోన్ కన్వీనర్, ముత్యం సతీష్ బీసీ సంఘాల నాయకుడు, దుమాల రమేష్ , దాముక కరుణాకర్ మాల మహానాడు మండల అధ్యక్షులు, కొండుకూరి ప్రభుదాస్ తాళ్లపల్లి రాజేశ్వర్ అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షులు, సాయిని ప్రసాద్ నేత నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కోడి సృజన్ సమతా సైనిక దళ్ జిల్లా ఉపాధ్యక్షులు, సులువ జనార్ధన్ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి,ఫజల్ ఖాన్ మైనారిటీ నాయకులు, అజారుద్దీన్ మైనారిటీ నాయకులు, వోల్లల నరస గౌడ్ గౌడ సంఘం డివిజన్ అధ్యక్షులు, అంబేద్కర్ సంఘం నాయకులు ధూమల్ల ప్రవీణ్, కొండుకూరి ప్రశాంత్, కొండుకూరి రాజు, ముత్యం శ్రీకాంత్, సతీష్ గౌడ్ గౌడ సంఘం పట్టణ అధ్యక్షులు, ఐలవేణి రవి ముదిరాజ్ సంఘం మండల నాయకులు, ముదురుకోళ్ల రవి పూసల సంఘం జిల్లా అధ్యక్షులు, మరియు జునుగురు మల్లయ్య తదితరులు పాల్గొని మహాత్మ జ్యోతిబాపూలే గారికి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### ■ కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళి





**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 11, నవభూమి ప్రతినిధి:** శుక్రవారం స్థానిక ఎన్.టీ.ఆర్. స్టేడియంలో ఉదయం 6:30 గంటలకు కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి వేడుకలు నామిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు, బలహీన, నిమ్న వర్గాల కోసం అనేక సేవలు చేసిన గొప్ప వ్యక్తిత్వం అని అన్నారు. ఆయన తన ‘గులాంగిరి’ పుస్తకం ద్వారా ఆధిపత్య కుల వ్యవస్థను సవాలు చేసి, సామాజిక, ఆర్థిక సమానత్వం మరియు స్త్రీ విద్య కోసం అవిశ్రాంతంగా పోరాడారని కొనియాడారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం సత్యశోధక సమాజాన్ని స్థాపించిన పూలే, విద్య ద్వారానే అసమానతలు తొలగిపోతాయని గట్టిగా నమ్మి, స్త్రీల కోసం అనేక పాఠశాలలు స్థాపించి, తన సతీమణి సావిత్రిబాయి ద్వారా విద్యాబోధన చేయించిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన జీవితాన్ని అర్థం చేసుకుని, ఆయన కోరుకున్న సమాన సమాజాన్ని నిర్మించేందుకు ఆయన రచనలను అధ్యయనం చేయాలని, ఆయనకు భారతరత్న బిరుదు ప్రదానం చేసి గౌరవించాలని ఈ సందర్భంగా కోరారు.

ముఖ్య సలహాదారు మైస శ్రీనివాసులు మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే చేసిన పోరాటాలు, సిద్ధాంతాలకు పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చినప్పుడే ప్రభుత్వాలు వాటిని గుర్తిస్తాయని, ఆ సిద్ధాంతాలకు విలువ ఇస్తాయని అన్నారు. పూలే ఆశయాలకు సంబంధించిన పుస్తకాలను అధ్యయనం చేసి, వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, ప్రచార కార్యదర్శి రాచకొండ ఉపేందర్, నరసింహారావు, హత్యానాయక్, నాగేశ్వరరావు, పెద్ది వెంకన్న, మద్దెర్ల రాజన్న, కిషన్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పాశం మల్లారెడ్డి, డోలి జగదీష్, నల్లు దేవేందర్ రెడ్డి, దామోదర్, సంద వెంకన్న, పరమాత్మ చారి, మణి ప్రసన్న, వాసం నాగేశ్వరరావు, బిక్షం, ప్రభాకర్, లస్కర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు. జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా నిర్వాహకులు సంకల్పించారు.

# సొమ్ము కేంద్రానిదైతే సోకు రాష్ట్రానిది

### ■ బీజేపీ మండల అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి



**వికారాబాద్-నవభూమి :** కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు వచ్చే నిధులతో రాష్ట్ర ప్రభుత్వం సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిదిగా వ్యవహరిస్తున్నట్లు గా ఉందని బీజేపీ మండల అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి అన్నారు. గావ్ చలో అభియాన్ కార్యక్రమంని మర్పల్లి మండల అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలో లోని పట్లూరు, కొంశాట్ పల్లి పంచాలింగల్, నర్సాపూర్, తాండ, గుండ్లమర్పల్లి, పిలిగుండ్ల, సీరిపురం తదితర గ్రామాలలో పార్టీ నాయకులు వెళ్లి వారికి కేటాయించిన గ్రామాలలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరెద్రమోడ ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతునాయని అన్నారు. కేద్రం ప్రభుత్వం ఏనో సంక్షేమ పథకాలు ఇస్తుదని వారు అన్నారు. దాని ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం పెరుమార్చి వాడుకుంటుదని తెలియజేసారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గావ్ చేలో అభియాన్ అసంబ్లీ కన్వీనర్ శివరాజ్, ప్యాట శంకర్, బలరాం గౌడ్, లక్ష్మణ్, అమర్నాథ్, ఆనందం గ్రామస్తులు పాల్గొన్నారు

## జాన్సన్ నాయక్ పర్యటన









**జన్నారం, నవభూమి :-** మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి భుక్యా జాన్సన్ నాయక్ పర్యటించారు. కామన్ పల్లి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త జాడి వెంకటేష్ ప్రమాదవశత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను పరామర్శించారు అనంతరం ఇటీవల వివాహం చేసుకున్న అదే గ్రామానికి చెందిన పసుల రాజన్న సుజాత లని వారి నివాసానికి వెళ్లి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కిష్టాపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న ఆలయంలో సూర్య నవగ్రహాలు మహాగణపతి విగ్రహ యంత్ర ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల్ ప్రెసిడెంట్ గుర్రం రాజారాం రెడ్డి , ప్రధాన కార్యదర్శి సులవ జనార్దన్ ,రాజేష్ యాదవ్,యూత్ మండల్ ప్రెసిడెంట్ పేరం శ్రీనివాస్ , మండల్ సీనియర్ నాయకులు ఫజల్ ఖాన్ , మండల్ సీనియర్ నాయకులు , మాజీ ఎ ఎంసీ డైరెక్టర్ తేజావత్ భరత్ నాయక్ , సోషల్ మీడియా జునుగురు గణేష్ , గ్రామ నాయకులు బైకం లక్ష్మణ్ , ముల్కల్ల రాకేష్ , జాడి రాజేందర్ , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు పూలమాలవేసి నివాళులర్పించిన గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి

**వీపనగండ్ల ఏప్రిల్ 12 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనిచేస్తున్న కూలీలతో కలిసి వీపనగండ్ల గ్రామ పంచాయతి కార్యదర్శి రమేష్ రెడ్డి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గడ్డల రాముడు మరియు ప్రధాన కార్యదర్శి దయ్యాపు రాజు కోశాధికారి మీసాల గంగులు సహాయ కార్యదర్శి మీసాల రాజశేఖర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు,మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయునికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం పెద్దలు మీసాల పెద్ద రాములు మరియు మీసాల నాగన్న, తప్పెట స్వాములు, దయపు రఘు, దయ్యాపు పెంటయ్య, గడ్డల చంద్రయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ శిల్ప, డయ్యాపు గణేష్, మీసాల సహదేవుడు, బండారి విష్ణు,పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది



# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి ఏప్రిల్ 11 (నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హైదరాబాద్‌లోని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ని మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని రాయపర్తి మండలం మరియు కొడకండ్ల మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గాభివృద్ధిపై, ప్రజల మౌలిక అవసరాలపై, గ్రామ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై ఎమ్మెల్యే గారికి, ఇంచార్జ్ గారికి తెలియజేశారు. ఎమ్మెల్యే సమస్యలు విన్నారు మరియు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇదే కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకులకు దిశానిర్దేశం చేస్తూ, పార్టీ బలోపేతానికి పటిష్టమైన సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. యువజన నాయకుల ఉత్సాహం, కార్యకర్తల నిబద్ధతను అభినందించారు. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి కలిసిన వారిలో రాయపర్తి మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, ఎండి రియాజ్, ఎండి ఫెరోజ్, బక్కతట్ల రాజశేఖర్, మచ్చ సచిన్,. ఉన్నారు.



# ప్రజా నాయకుడు, పోతిరెడ్డి
# ఘనంగా పోతిరెడ్డి జన్మదిన వేడుకలు



**బూర్గంపాడు ఏప్రిల్ 11 నవభూమి:** బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి పరిచయం అవసరంలేని సుపరిచితుడు, తన చిరునవ్వుతో ప్రజల మనసును గెలుచుకున్న మంచి నాయకుడు. పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితుడు. ఎమ్మెల్యే తన నివాసంలో మిఠాయి తినిపించి పోతిరెడ్డికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకుడంటే నమ్మించేవాడు కాదు నడిపించేవాడు, గెలిచేవాడు కాదు గెలిపించేవాడు, సామాజిక బాధ్యత కంటే కూడా ముఖ్యమైనది వ్యక్తిగత బాధ్యత. పైన తెలిపిన బాధ్యతలన్నీ కలగలిపిన నాయకుడు మన పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. తన ఇంటి వద్దకు చేరి కేక్ కట్ చేసి తినిపించి శాలువా కప్పి తన అభిమానాన్ని చాటుకొని భారీ స్థాయి లో శుభాకాంక్ష లు తెలియజేశారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి నాయకుడి గా అంచలంచలు గా ఎదుగుతూ లక్ష్మీపురం పంచాయతీకి సర్పంచ్, ఉప సర్పంచ్ గా దశాబ్ద కాలం పాటు సేవలు చేసి తనదైన శైలిలో ఆపదలో ఉన్న వారికి ఆత్మీయుడుగా జనాదరణ పొందుతూ తనకంటూ ప్రజల్లో ఒక సముచిత స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి పోతిరెడ్డి. ప్రజాసేవలో తనకు తానే సాటి బూర్గంపాడు మండల వ్యాప్తంగా ప్రజాదారణ పొందుతున్న నాయకుడు.నిన్న తన పుట్టినరోజు కావడంతో అభిమానులు తను ఇంకా ఉన్నత మైన స్థాయి లో ఉండాలని ఆశీర్వదించారు. ఇటువంటి పుట్టిన రోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని ప్రజా సేవలో ఎల్లప్పుడూ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని అభిమానులు కార్యకర్తలు దీవించారు



# పోలవరం ముంపు బాధిత గ్రామాలకు న్యాయం చేయండి

### ■ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం

**బూర్గంపాడు ఏప్రిల్ 11 నవభూమి:** రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో భాగంగా బూర్గంపాడు విచ్చేసిన సందర్భంగా గోదావరి ముంపు బాధిత గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపించాలని బూర్గంపాడు వైపు గోదావరి సరిహద్దు ప్రాంతంలో కరకట్టలు నిర్మించాలని కే.వి రమణ, భూపల్లి నరసింహారావు, గూడూరి వెంకన్న ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కే.వి.రమణ పత్రిక ప్రకటన విడుదల చేశారు. బూర్గంపాడు మండలంలో ఆంధ్రప్రదేశ్ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా గోదావరి ముంపు తీవ్రత పెరిగిందని వర్షం పడుతుందంటే రైతులు రైతు కూలీలు వ్యాపారస్తులు సాధారణ ప్రజానీకం వరద భయంతో గజగజ వనికే పరిస్థితి దాపురించిందని విచారం వ్యక్తం చేశారు.

గోదావరి ముంపు తీవ్రత నుండి శాశ్వత పరిష్కారం చూపించాలని కోరుతూ గతంలో రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో 2013 భూ సేకరణ చట్టాన్ని అనుసరించి ముంపు బాధిత ప్రాంత ప్రజలకు సమగ్ర పరిహారం పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పి పి ఏ )నుండి ఇప్పించాలని, ఎత్తైన ప్రాంతాలలో పక్కా గృహాలు నిర్మించి తద్వారా శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ తో బూర్గంపాడు మండల కేంద్రంలో 2022 ఆగస్టు 19 నుండి 53 రోజులు కుల మతాలు రాజకీయా పార్టీలకతీతంగా రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగిందని మంత్రికి వివరిస్తూ ఆ సందర్భంలో తమరు దీక్షా శిబిరాన్ని సందర్శించి మీకు అండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడి బాధితులకు పూర్తి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని కావున న్యాయం చేయాలని వేడుకోవడం జరిగింది. అదేవిధంగా మండలంలో గోదావరి సరిహద్దు ప్రాంతం వెంబడి వరద తీవ్రత నుండి రక్షణగా కరకట్టలు నిర్మించాలని విజ్ఞప్తి చేశామని తెలియజేశారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు భూపల్లి నరసింహారావు, కె.వి రమణ, గూడూరి వెంకన్న, ఇరుగు ఈశ్వరరావు, హరి ప్రసాద్, లక్కోజు విష్ణు తదితరులు రెవెన్యూ మంత్రికి వినతి పత్రం అందించడం జరిగింది

